International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.6, Issue-1, January, 2019
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# తెలుగు సంస్కృతిలో స్త్రీల పాత్ర

డా. యం. గిరిబాబు
తెలుగు విభాగం
బెంగుళూరు విశ్వవిద్యాలయం
బెంగుళూరు
చరవాణి: 9704738146

## ప్రాచీన చరిత్రలో స్త్రీలు

భార్యతో కలసి భుజించడం దక్షిణ దేశాచారమని స్మృతుల ద్వారా తెలుస్తుంది. అమరావతీ స్తూప శిలలపై చెక్కిన చెక్కడాలు అప్పటి స్త్రీ, పురుషుల వేషాన్ని, అలంకారాలను ప్రదర్శిస్తాయి. అప్పటి స్త్రీల ఒంటిపై భాగాన వస్త్రధారణ ఉన్నట్లు కనిపించదు. పైట వేసుకొని మర్యాద మహారాష్ట్ర స్త్రీల నుండి పూర్వాంధ్ర స్త్రీలు నేర్చుకున్నట్లు కొందరి అభిప్రాయం.

ఆ కాలపు స్త్రీలు వివిధ రకాల ఆభరణాలను ధరించేవారు. అమరావతీ శిల్పాలలో స్త్రీల నడుముకు ఒడ్డాణాలు కన్పిస్తాయి. బిళ్ళలతో కూడిన మెడసరాలను ధరించేవారు. పెద్ద చెవిపోగులు భుజాల మీదికి జారుతూ కనిపిస్తాయి. చేతులకు మణికట్టులకు బరువైన కంకణాలు కనిపిస్తాయి. స్త్రీ ముఖాల మీద పచ్చబొట్లు పొడిపించుకొనే అలవాటు ఉండేది. ఇప్పటికీ పల్లెటూరి స్త్రీలు చేతుల మీద పచ్చబొట్టుతో తన పేరును, తన భర్త పేరును మురిపెంగా పొడిపించుకోవడం కనిపిస్తున్నది.

ఆ కాలం స్త్రీలు స్వాతంత్ర్యం కలిగి బహిరంగ జీవితానికి అలవాటుపడిరి. వారు యవనికుల బాటున ఉన్నట్లు కనిపించదు. ఈ శిల్పాలతో స్త్రీ పురుషులు నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా కలసి తిరిగినట్లు కనబడుతుంది. సంగీత సభలలోను, విద్యాగోష్ఠులలోను, నాట్య మండలలోను స్త్రీలు పురుషులతోపాటుగా సమాన ప్రతిపత్తి, గౌరవ ఆధారాలు పొందడం ప్రశంసావహం.

ప్రాచీనాంధ్ర మహిళా మణులు కొందరు శాసనముల ద్వారా తెలుస్తున్నారు. వీరికి దేవి, సరిశ్రీ భట్టారిక వంటి గౌరవ వాచకాలు పేర్లకు ముందు, వెనుక చేర్చబడి కనిపిస్తాయి. భర్తల రాజకీయాధికారి సూచకాలైన బిరుదులు వారి వారి భార్యలకు కూడా చెల్లుచుండెను. దేవి నాగానిక శాతవాహన చక్రవర్తియైన మొదటి శాతకర్ణి రాణి.

ఆమె తన భర్త చేసిన క్రతువులను, ఇచ్చిన భూరి దక్షణయ ప్రశంసిస్తూ నానాఘాట్ వద్ద శాసనం వేయించింది. ఆ రాణి యోగ్య శీలం శాసనంలో ఇట్లు వర్ణింపబడింది. “ఈమె ప్రతిమాసం ఉపవలసించునది. గృహమందుండియు తాపసి వంటిది. బ్రహ్మచర్యమున చరించును. దీర్ఘం యజ్ఞ వ్రతములందు దీక్షితురాలు”.

## కొందరు చారిత్రక ప్రసిద్ధి చెందిన స్త్రీలు

గౌతమీ బాలశ్రీ గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి. ఈమె మనుమడును, వాసిష్ఠీ పుత్రుడును అయిన పులోమావి నాసిక శాసనంలో ఈమెను ఇలా భూషించాడు. “మహాదేవి గౌతమీ బాలశ్రీ సత్యదాన

అహింసా నిరతురాలు. తపోదమ నియమోపవాసతత్పర. రాజర్షి పత్నికి గల యోగ్యతా పూర్తిగా కలది. ఈమె బౌద్ధభిక్షువుల పుత్ర శాతకర్ణి భార్య వాసిష్ఠీదేవి. ఈమె గౌతమీ పుత్ర శాతకర్ణి కోడలు, పులోమావి తల్లి. ఈమె అత్త కోడం(డ్రు కుంతీ ద్రౌపదుల నరసన నిలుపదగినవారు.

వాసిష్ఠీదేవి ధర్మకార్యాలు ఒక నాసిక్ శాసనంలో చెక్కబడినాయి. తాను రాజమాతనని, జీవసుతనని (చిరంజీవియైన కుమారుడు కలది) చెప్పుకొన్నది. తిరుణ్హు పర్వతంలో ఒక గుహను బౌద్ధభిక్షువులకు తొలపించి ఇచ్చి ఆశ్రమణకుల జీవనానికి ఒక గ్రామం కూడా ధానం చేసింది.

గౌతమీపుత్ర శాతకర్ణి కాలం నుండి శాతవాహన చక్రవర్తులు. మాతృభక్తి పరులై, తమ తల్లి పేరు ముందు చెప్పి తమ పేరు తరువాత చెప్పుకొనెడివారు. వాసిష్ఠీపుత్ర పులోమావి, మాడరీ పుత్ర శవసేనుడు, గౌతమీ పుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి వంటి పేర్లు శాతవాహనులలో ఉండినది. ఈ ఆచారాన్ని శాతవాహనులు తరువాత ఆంధ్ర దేశమున ఏలిన ఇక్ష్వాకు రాజులు కూడా పాలించారు. వాసిష్ఠీ పుత్ర శాంతమూలుడు, మాడరీపుత్ర వీర పురుషదత్తుడు మొదలైనవి వారి పేర్లు. ఇక్ష్వాకుల నాటి ఆంధ్ర స్త్రీలు భర్తల బిరుదములను ధరించినట్లు కనిపించును. మహతుల వరి అడవి శాంతిశ్రీ పెనిమిటి మాహాతల వరి అనగా సేనాపతి వంటి ఉద్యోగి, భర్త బిరుదాన్నే ఈమెకు వాడారు. వీరపురుషదత్తుని రాణి పేరు రుద్రభట్టారిక, ఈమె ఉజ్జయినీ శకరాజుల ఇంటి ఆడపడుచు.

బాపిసిరినిక, వమ్మసిరినిక, శాంతి సిరినిక, స్కంద సిరినిక, నాగసిరి, రామసికి, కుసుమ లత మొదలైనవి ఆనాటి రాజకాంతుల పేర్లు. ఈ అంతఃపుర స్త్రీలందరూ బుద్ధ ధర్మపరాయణులు నాగార్జున కొండ మహాచైత్యానికి ధనదానం చేసి ఆయన స్తంబాలెత్తించి పుణ్యమార్గాన పోయిన సాధ్వీమణులు వీరు. వీరు పురుషదత్తుని రాజ్యంలో 'బోధిసిరి' అనే సంపన్నురాలుండెను. ఈమె తన ధర్మాల చేత రాజకాంతలను కూడి మించి పోయింది. ఇక్ష్వాకు రాజుల ముఖ్య పట్టణమైన విజయపురిలోని సంఘారామానికి ఈమె ఎన్నో ధర్మాలను నెలకొల్పింది.

**మధ్యయుగంలోని స్త్రీలు**

ఈ కాలపు స్త్రీలు ఇండ్లలో రాణి వాసాలలో జీవితం గడిపినట్లు ఊహించవలసి వుంది. దానికి హేతువు ఆ కాలపు కల్లోల రాజకీయ పరిస్థితులు. మహమ్మదీయులు దాడుల వల్ల దేశంలోని శాంతిభద్రలు కరువయ్యాయి. స్త్రీ సమాన సంరక్షణం, గోబ్రాహ్మణ రక్షణం వీరుల రక్తర్పాణం కోరిన దినములవి కావున స్త్రీలు గోప్యంగా బతికారు. వారు ఎండకన్నెరుగరు. ఆ సూర్యం పశ్యలను వర్ణన వీరి యొడ సార్థకం.

మహమ్మదీయులతో యుద్ధాలు కొంత వరకు చల్లారిన తరువాత కూడా స్త్రీలకు మునుపటి స్వాతంత్ర్యం రాలేదు. అయినా మధ్యయుగపు స్త్రీలలో ప్రతిభావంతురాండ్రు కొందరు లేకపోలేదు. పల్నాటి వీరచరిత్రలో పేరు మోపిన నాగమ్మ, శీలమ్మ, మాంచాల, కాకతీయ చక్రవర్తిని రాణిరుద్రమ్మ ఆమె సోదరి కోట గుణపమ్మ వంటివారు. అంధకారంలో దీపికలు. రాజకీయ రంగంలో ధార్మిక

రంగంలో వన్నెగాంచిన కవనితలు కొందరు శాసనాల వలన తెలియవత్తురు.

కాకతీయుల కాలం నాటి విరియాల ఎర్రనరేంద్రుని భార్య కామసాని. ఈమె చరిత్ర గూడూరు (తెలంగాణా) శాసనం ద్వారా కొంత తెలుస్తుంది. ఈమె రాజకీయ చతురులుగా, వీర వనితగా కనిపిస్తుంది. కామసాని కాకతీయ చేతరాజు రాజ్యం పోగొట్టుకొనే స్థితికి వచ్చినపుడు ఈమె శత్రువుల నుంచి కాకతీయులను పునఃప్రతిష్టించి కీర్తిగాంచింది. 'ఎఱక సానమ్మ' అనే భార్మత్మురాలు పిల్లల మర్రి చేతిరెడ్డి సతీమణి. ఈమె పిల్లల మర్రితో తన పేర ఎరకేశ్వరదేవుని ప్రతిష్టించి ఆ దేవుని గుడికి సమస్త సదుపాయాలు కల్పించింది. ఎరక సముద్రమనే గ్రామం స్థాపించి తన పేర ఎరకమఠం కట్టించింది.

మధ్యయుగ స్త్రీలను గురించి తెలియదగిన మరొక విశేషాంశం ఉంది. వీరి పేర్లు సంస్కృత వాసన బొత్తిగా లేని దేశీయ పదాలు. మమ్మక్క, రుయ్యమ్మ, మైలమ్మ, నాగసాని వంటివి వారి పేర్లు. వీరశైవ మత విజృంభణ మధ్యయుగ స్త్రీలోకంలో ఒక జాగృతి కలిగించినట్లు తోచును. భక్తి ప్రధానమైన మతం కావడం చేత ఇది స్త్రీలను బాగా ఆకర్షించింది. భార్య శివభక్తురాలైన భర్త కాకపోయిన ఆమె పెనిమిటిని నిరసింపవచ్చునని శివతత్త్వసారం గ్రంథంలో మల్లికార్జున పండితారాధ్యులు బోధించారు. పండితారాధ్యుల వారితో శైవధర్మ ప్రశంసలో పాల్గొన్న సూరసానమ్మ గొప్ప భక్తురాలు. పాల్కురికి సోమన బసవపురాణంలో నిమ్మవ్వ, గుడ్డవ్వ, సంగలవ్వ, బెజ్జ మహాదేవి, దుగ్గళవ్వ మొదలైన భక్తురాంధ్ర కథలున్నాయి.

## విజయనగర యుగం – స్త్రీలు

విజయనగర వైభవం చెల్లిన శతాబ్దాలలోనూ నాయక రాజుల యుగంలోను స్త్రీలు కార్యక్షేతుల కంటె కళారంగాలలో ఎక్కువగా కనిపిస్తారు. సంగీత చిత్రలేఖన నృత్యాది లలిత కళలు వారి సొమ్ములు, ప్రబంధ నాయకులందరూ వీణావాదన కుశలురు. వరూధిని, కలభాషిణి, గిరికాదేవి మొదలైన వారి గానం వెన్నతో పెట్టిన విద్య. పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నం కథను బట్టి అంతఃపురకాంతలు చిత్రలేఖనాన్ని అభిమాన విద్యగా నేర్చుచుండిరని ఊహింపవచ్చు. నాట్యకళ గణికల ఆధీనంలో ఉండినట్లు నాయకరాజు యుగంలో ఎన్నో నిదర్శనాలున్నాయి. ఈ కాలపు స్త్రీలు సాహిత్య క్షేత్రంలో కూడా ప్రవేశించి తమ ప్రజ్ఞను వెలయించారు. ముద్దు పళని, రంగాజమ్మ వంటివారు సంస్కృతాంధ్ర కావ్యాలు రచించి ప్రసిద్ధికెక్కారు.

## స్త్రీలు–కొన్ని సాంస్కృతిక విశేషాలు

ఆంధ్రదేశంలో ఇక్ష్వాకుల కాలం నుండి మేనరిక వివాహ వ్యవస్థ ప్రారంభమైంది. మేనత్త కుమార్తెలు మేనమామ కుమారులను పెండ్లాడటం ఒక సాంప్రదాయంగా మారింది. స్త్రీల వల్ల చుట్టరికం దాని ద్వారా బలగం ఏర్పడడానికి అవకాశం ఏర్పడింది. పురుషులలో వ్యాపించిన బహుభార్యత్వం స్త్రీలకు బాధాకరగా పరిణమించింది. దీనికితోడు వారవనితలు కుటుంబ స్త్రీ సుఖసంతోషాలను పోగొట్టేవారు. "స్త్రీకి ఒకే భర్త ఆమె ఒక్కసారే పెండ్లాడడానికి అర్హురాలు" అని

ధర్మశాస్త్రాలు కఠినంగా సూత్రించాయి. ఈ నియమాలు పురుషులకు వర్తించక పోవడంవల్ల పురుషులు రెండు, మూడు వివాహాలు చేసుకొని స్త్రీలకు మనస్తాపం కల్గించారు. అందువల్ల స్త్రీ భర్త మనస్సును సంతోషపెట్టి తన బతుకును బాగు చేసుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేయవలసి వచ్చింది.

శంకాశీలమైన సంఘంలో స్త్రీకి మాంగల్యం నైతిక కవచంగా ఉండడంచేత దానిని కాపాడుకోవడం కోసం ఆమె వేయి దేవుళ్ళకు మొక్కుకోవలసిన అవసరం ఏర్పడింది. ఆనాడు సమిష్టి కుటుంబ పద్ధతి కావున పురుషులు ఏదో విధంగా కలసిపోతున్నారు స్త్రీలలో అభిప్రాయ భేదాలు తలెత్తాయి. సవతుల కొట్లాటలు, వదిన మరదళ్ళ తగాదాలు, అత్తాకోడండ్ల తగాదాలు కనిపిస్తాయి. అత్తల ఆడబిడ్డల మధ్య కలసి జీవించడం స్త్రీలు నేర్చవలసిన మొదటి శిక్షణగా వుండేది. కొత్తకోడలకి అత్తవారింట స్త్రీలకు తగాదాలు నిత్యదృశ్యాలైనాయి. “ఆడుబిడ్డ సగం మగడు. అత్తలేని కోడలు ఉత్తమరాలు” మొదలైన సామెతలు గృహం నుండే పుట్టాయి.

**నోములు – వ్రతాలు**

మాంగల్య సంరక్షణ కోసం, అత్తవారింట బాగా కలసి జీవించడం కోసం స్త్రీ ఎన్నో రకాలు నోములు వ్రతాలు చేయు ప్రారంభించింది. సదాచారం, మంచి నడవడిక, నీతి నియమాలు మొదలైన లక్షణాలు ఏర్పడి మానసిక శాంతి చేకూరడానికి ఇలాంటి నోములు వ్రతాలు ఏర్పరచబడినాయి. పాశ్చాత్య నాగరికత, నాస్తికత్వం పెరుగుతున్న వర్తమాన కాలంలో స్త్రీలు ఆచరించే నోములు అపహాస్యపాలై మరంగున పడిపోవడం మహిళాలోకానికి, సంఘానికి నష్టహేతువని చెప్పక తప్పదు. అర్ధవంతమైన ఈ నోములలో జన విజ్ఞానమెంతో ఇమిడి ఉంది.

**కన్నెతులశమ్మ నోము**

ఇది పెండ్లికాని అమ్మాయిలు ఆచరించే నోము. తులసి కోట ఇంటి కల్పవృక్షం. ఇల్లాలు లేని ఇల్లు వలె తులసిలేని ఇల్లు శూన్యం. కన్నె పిల్లలు పొద్దునే లేచి శుచులై తులశమ్మ దగ్గర 5 పద్యములు ముగ్గులు పెట్టి ఐదు వత్తులు వెలిగించి పూజిస్తారు. ఈ నోము శివరాత్రికి ఆరంభించి ఒక సంవత్సరం చేస్తారు. ఇలాంటి వ్రతాలు నోములు ఆచరిస్తే పెండ్లికాని అమ్మాయిలకు త్వరగా పెండ్లి అవుతుందని పెండ్లి అయిన తరుణ బాలికలకు మగని ప్రేమ స్థిరంగా ఉంటుందని నమ్మకం. ఈ వ్రతాచరణలో కొన్ని ఆరోగ్య సూత్రాలు కూడా ఉన్నాయి. వ్రతాలలో ముఖ్యంగా ఉపవాసం ఉంటారు. దీనివల్ల ఆరోగ్యం చేకూరుతుంది. ఇలాంటి నోములు మరికొన్ని ఉన్నాయి.

చిట్టిబొట్టు, ఉదయకుంకుమ, నిత్య శృంగారం దంపతి తాంబూలం మొదలైనవి స్త్రీలకు సౌభాగ్యాన్ని కలిగించే నోములు. శ్రావణమాసంలో మొదలై దీర్ఘకాలం ఆచరింబడే నోములు కొన్ని ఉన్నాయి. శ్రావణమాసపు నోములు, పోలాల అమావాస్య, అట్లతదియ మూగనోము మొదలైనవి.

దీపావళి మొదలు కార్తీక శుద్ధపౌర్ణమి వరకు బాలికలు ఈ నోమును నోముకొంటారు. వాఙ్మయమం వారి కలవరపరుచుట దీని ఉద్దేశం. సమిష్టి కుటుంబంలో మెలగవలసిన స్త్రీకి మూగనోము మంచి శీలపోషకం. సాయంకాలం నాలుగు గడియాల వేల అన్నం తిని శింగారం

చేసుకొని గౌరీదేవిని పూజించి ఊరి పేరంటాండుకు వధువు బొట్టు పెట్టి ఈ నోమును ఆహ్వానిస్తుంది. నాగుల చవితి, బొమ్మల నోము కూడా ఇలాంటి నోములే.

**సంస్కృతి పరిరక్షణ – స్త్రీలు**

ప్రాచీన కాలం నుండి స్త్రీల వల్లనే దేశీయ సంస్కృతి నిలిచి ఉందదనంలో అభిప్రాయ భేదం లేదు. ఆంధ్రుల సంస్కృతిలో ప్రధానాలైన సంగీత నృత్యాది లలితాకళలలో వారాంగనబ ప్రసిద్ధి చెందినారు. వీరవనితలు పురుషులను వలన సంసార స్త్రీలకు ఇక్కట్లు కలిగించేవారని ఒక అభిప్రాయం ఉన్నప్పటికీ, గృహాలలోని ప్రతివతల పాతివ్రత్యాన్ని నిలిపింది కూడా వారాంగనలేనని పండితులు చెబుతున్నారు. విలాసవంతమైన పురుషులు పక్కిండ్లలోని స్త్రీలపై అత్యాచారాలను పూనుకోకుండా వారికి అవసరమైనపుడు వీర వనితలు తమ ఇండ్లకు రానించి వారి కోరికలు తీర్చడం ద్వారా స్త్రీల పాతివ్రత్యాన్ని నిలిపినట్లు తెలుస్తుంది. పండుగలు సంస్కృతి పరిరక్షణకు ఏర్పడినవే. ఎక్కువగా పండుగలు దేవాలయాలలో జరుగుతాయి.

దేవాలయాలలో నృత్యమంటపాల మీద వీరవనితలు నాట్యం ప్రదర్శిస్తారు. ప్రజలంతా అక్కడికే వచ్చి తిలకిస్తారు. దేవుని ఊరేగింపు జరుగుతున్నప్పుడు సానులు దేవుని ముందు పాటలు పాడుతూ నృత్యం చేస్తూ దేవుని సేవిస్తారు. ఈ నాటికీ లలితకళలు చెక్కుచెదరకుండా ఉండదానికి ఆనాటి వీరవనితలైన నర్తకీమణులే కారణం. ఈ రకంగా వారు సంస్కృతిని పోషించారు.

సంసార స్త్రీలు తమ సంసార భావాలతో కుటుంబంలోని వారందరి నడతని తీర్చిదిద్ది వారిలో మంచి నడతను కలిగించడం ద్వారా సంస్కృతిని రక్షించారు. రాజు ఆస్థానాలలో గౌరవాలు పొందిన స్త్రీలంతా సాహిత్య గ్రంథాలు సృష్టించి సంస్కృతిని పోషించారు. ప్రభుత్వాలలో భాగస్వామినులైన స్త్రీలు, పరిపాలకురాండ్రైన స్త్రీలు సంప్రదాయబద్ధమైన సంస్కృతిని పరిరక్షించారు.

సంస్కృతికి పునాది అయిన మతానికి ఎనలేని సేవ చేసి విరివిగా దానాలను చేసి కీర్తి పొందారు. ఈ రకంగా పరిశీలిస్తూపోతే సంస్కృతి పరిరక్షణలో స్త్రీల పాత్ర ఎంతో ఉన్నట్లు స్పష్టమవుతుంది.